**ప్రేమ చాలా చిత్రమైంది. అద్దంలో ముఖం చూసుకున్నట్లు తనలో తననుగాక, అసూయలో చూసుకోవాలనుకోడమే ఆశ్చర్యం!**

"ఏమోయ్! రాధాదేవీ వస్తున్నావా, నీ మొగుడికి కాస్త కాఫీ యిచ్చి వాడి ప్రాణాలు కాపాడుకో! తర్వాత నీ యిష్టం. మొగుడిగా చెప్పడం నా ధర్మం కాబట్టి చెప్పాను."

"ఆ- వస్తున్నా. ఆ యమధర్మరాజును కాసేపు ఆగమనండి. నా మొగుడి ప్రాణాలు రక్షించుకోవడానికి కాస్త టైం పడ్తుంది. పోపు మాడిపోతోంది."

"ఆ! ఆ! ఏమిటోయ్! నీ మొగుడి ప్రాణరక్షణకన్నా వెధవది ఆ ఆవాలు, మెంతులూ వేసిన పోపుమీద ప్రాణమా! హా హతవిధీ! ఇదే సతీ అనసూయో, అరుంధతో అయితే ఈపాటికి బక్కెట్లు బక్కెట్లుగా కాఫీ సరఫరా చేసేవారు."

"ఆ నాకు తెలియకడుగుతాను. అనసూయ, అరుంధతి మీ కెందుకు కాఫీలిస్తారండి" అంటూ కాఫీ గ్లాసు అందించింది రాధాదేవి.

"నా క్కాదు లేవోయ్. వాళ్ళ మొగుళ్ళకే. అది సరే; యేమిటీ అవతారం. టైమ్ అవుతోంది. అర్జంటుగా సినిమా కెళ్ళామని టికెట్టుకూడా తెచ్చాను. దబ్బున మొహం కడుక్కో, అల్లాగే నాకూడా కిడిగేయ్. ఝుయ్‌మంటూ చెక్కేద్దాం."

"చెక్కెయ్యటానికి మనం 'ఝుయ్'మంటం యెందుకుగాని నాకుచెప్పి తెచ్చారా టిక్కెట్టు. నేను రాను. మీరు వెళ్ళండి. కావాలంటే టిఫినుకూడా కట్టిస్తాను."

"అంతేనంటావా? సరే టిఫిను కట్టెయ్యి. నేనూ పోనుసినిమాకి. అలావెళ్ళి టిక్కెట్టు ఎవరికైనా అమ్మేసి, నువ్వు కట్టిన టిఫిను తినేసి ఒక అరగంటలో ఇంటికొచ్చేస్తాను. ఎంచక్కా హాయిగా యిద్దరం...."

"ఛీ సిగ్గులేని మాటలు."

"ఏమిటి! సిగ్గా? నిన్ను కట్టుకున్నప్పుడే వదిలేశానోయ్. యింతకీ వస్తావా? రావా?"

"ఆగండి. ఐదు నిముషాల్లో తయారవుతా" అంటూ లోపలికి వెళ్ళింది రాధాదేవి.

తృప్తిగా కుర్చీలో వెనక్కి వారిగాడు కృష్ణమూర్తి. మూన్నెళ్ళ కాపురంలో మూడు నిముషాలు కూడా విచారంగా గడవలేదు. పది గంటలకి ఆఫీసు. ఐదు-ఐదున్నరకి మళ్ళీ యిల్లు. వెళితే షైర్లు. లేదా సినిమా-ఇంతే టైంటేబులూ. చదువుకున్న భార్యా, అందమైంది, చమత్కారంగా మాట్లాడగలిగింది దొరకడం తన అదృష్టం అనుకున్నాడు కృష్ణమూర్తి.

"నేను రెడీ. అదేమిటీ మీరు మొహం కడుక్కోరా?"

"అవసరమంటావా? నువ్వు తప్ప ఇంకెవరు చూస్తారోయ్."

"అలాగేం. అయితే ఇలావుంటే మీ మొహం నేను చూడను."

"మరి."

"వేరే మొహం చూస్తాను. ఊళ్ళో మొహాలె వుండవా చూడ్డానికి"

"ఆగు అంత పని చేయకు. ఇప్పుడే వస్తా" అంటూ తనూ బయల్దేరాడు మొహం కడుక్కోవడానికి.

వెళ్ళేటప్పటికి సినిమా మొదలైంది. అదొక ప్రేమ సినిమా. సినిమాలో లేకపోయిన ఒక చిన్న ఆలోచన కృష్ణమూర్తికి తట్టింది. దాన్ని ఆచరణలో పెట్టాలని దృఢంగా నిశ్చయించుకున్నాడు.

వచ్చేటప్పుడు హోటల్లో భోజనం. మల్లెపూలతో పదింటికి ఇంటికి చేరారు. ఆ రాత్రంతా తనకు తట్టిన ఆలోచనలే నెమరువేసుకుంటూ నిద్రపోయాడు కృష్ణమూర్తి.

మర్నాడు ఆఫీసులో పెన్నూ, కాగితం పట్టుకొని కూర్చున్నాడు. రెండు కాగితాల మీద ఏదో రాసి చింపి మూడో కాగితం రాయడం పూర్తిచేసి కవర్లో పెట్టి పోస్టు చేశాడు ఆఫీసు పక్కన డబ్బాలో.

లోకల్ పోస్టు కాబట్టి పోస్టు చేసిన తెల్లారి మధ్యాహ్నం కృష్ణమూర్తి యింటికి కృష్ణమూర్తి పేరుమీద ఉత్తరం వచ్చింది. ఫ్రం అడ్రస్ చూసింది రాధాదేవి.

"సరళ, విజయవాడ" అనివుంది.

చింపి చదవడం మొదలెట్టింది.

"డియర్ కృష్ణా."

నీ దగ్గరనుంచి ఉత్తరాలులేవు. నన్ను మరిచిపోయావనుకోనా? దాదాపు 15 రోజులవుతోంది నీ ఉత్తరంముఖంచూసి. ఇన్ని రోజులా నన్ను విరహాగ్నిలో కాల్చేది? ఇది నీకు ధర్మమా?

లేకపోతే ఏమిటి! నాలుగు నెల్లకింద చివరిసారిగా కలిసినప్పుడు మనం అనుకున్నదేమిటి? నువ్వు చేస్తున్నదేమిటి? ఒక్కసారి కూడా నాదగ్గరికి రాలేదు అంత పాపం నేనేం చేశాను. లేకపోతే నీ భార్య మోహంలో పడి కొట్టుకుంటున్నావా? ఆఫీసుకు మూడు ఉత్తరాలు వారంలో రాశాను. జవాబు రాక ఇంటికే రాస్తున్నాను. ఇంక మూడు రోజుల్లో ఉత్తరం రాకపోతే నేను బయల్దేరి వచ్చేస్తాను.

వింటున్నావా?

సారీ-

చదువుతున్నావా?

ఉంటాను.

ఎదురు చూస్తూ
నీ హృదయ రాణి
సరళ.

ఆలోచించింది రాధాదేవి. తన మొగుడు యింత పని చేయగల సమర్థుడేగాని యిందులో ఎక్కడో కొంత అస్వాభావికత ఉన్నట్టు తోస్తోందనుకొని వెనక్కితిప్పి స్టాంప్ చూసింది.

ఆ ఉత్తరం హైదరాబాదులోనే ముషీరాబాద్ పోస్టాఫీసు దగ్గరో పోస్టు చేసింది. అంటే తన భర్త ఆఫీసు ప్రక్కనన్నమాట. అర్థమైంది రాధాదేవికి తనను ఏడిపించాలనే ఈ పని చేసినట్టు.

మామూలుగా ఐదింటికి కృష్ణమూర్తి వచ్చాడు.

"ఏమోయ్ సతీరత్నమా? ఇవాళేమన్నా ఉత్తరాలొచ్చాయా?" రోజూ అడగని ప్రశ్న ఇవాళడిగానే, అని- జ్ఞాపకం వచ్చి నాలిక్కొరుక్కున్నాడు.

"ఏమీ రాలేదు పతి భూషణంగారూ." అంటూ ఆశ్చర్యం వెలిబుచ్చింది రాధ.

"అలాగా" అయితే కాఫీ యివ్వు."

"అంటే కాఫీ తాగితే ఉత్తరం వస్తుందా."

"అది కాదులేవోయ్" అంటూ చిరాకు పడిపోయాడు.

ఆ మర్నాడు, రెండురోజులు, మూడు రోజులు గడిచినా ఉత్తరం రాలేదనే ఆనా బొచ్చింది రాధ దగరనుంచి. ఉత్తరం మిస్పయ్యిందనుకున్నాడు.




# ప్రేమ లేఖలు

రామప్రియ

వింటూనే షాక్ తిన్నాడు.

ప్రియమైన రాధా!

నువ్వు క్షేమమేనా డార్లింగ్! నీ ఉత్తరం నిన్నే అందింది. అందుకే వెంటనే రాస్తున్నాను. ప్రతి ఉత్తరంలో నీ భర్త మంచితనాన్ని గురించే రాసి బోరుకొటిస్తున్నావ్. నాకు వాడు పరమ విరోధి. నేను రాముడ్నయితే వాడు రావణుడు. నేను హీరోనైతే వాడు విలన్. లేకపోతే నా ప్రియాతి ప్రియమైన, నా ఆరాధ్య దైవమైన, నా కన్నుల వెలుగు అయిన నా రాధను దోచుకుంటాడా? వాడా మంచివాడు? వాణ్ని నువ్వు పొగిడితే నేను సహించి జీవించలేను.

ఇంతకీ నీ పుట్టింటికి ఎప్పుడు పంపుతాడు నిన్నా రాస్కెల్? వెంటనే నిన్ను చూడాలని వుంది. ఉత్తరం రాస్తావుకదూ?

నిన్ను ఆరాధించే
కళారాధకుడు
రవి.

నుదుటిమీద చెమట పట్టింది. ఏమీ ఎరగనట్టు ఉత్తరం అక్కడే వుంచేశాడు.

"రాధా."

"ఆ వచ్చే."

"ఇవాళేమన్నా ఉత్తరాలొచ్చాయా?" ఏమంటుందో చూడాలని చూసీ చూడనట్టు బూటు విప్పడంలో శ్రమపడుతున్నాడు.

"ఉత్తరం లేదండీ" అంటూ తత్తరపడుతూ టేబుల్ మీదున్న ఉత్తరాన్ని జాకెట్లో తోసేసింది మెల్లగా.

గమనించాడు కృష్ణమూర్తి.

"సరేలే! కాఫీ తీసుకురా."

"కాఫీ తాగుతే ఏస్తుందంటారా" అంటూ నవ్వబోయింది.

"ఊ! అతితెలివి తేటలు పోకు వెళ్లు."

"అబ్బో చాలా వేడిమీద వున్నారే."

ఎంత నటన. హూ. ఇంకా తెలియనట్టు వంచన. ఛీ ఈ ఆడజాతే యింత. తను యెంతగా కలలుకన్నాడు. తన జీవితాన్ని

వారం గడిచింది. ఆ రోజు ఆఫీసు నుంచి వచ్చి టేబుల్ మీదున్న ఉత్తరం చూశాడు కృష్ణమూర్తి చింపి వుంది. తనదేనేమో అనుకున్నాడు. యథాలాపంగా ఉత్తరం అడ్రసు చూశాడు.

'Mrs రాధా. C/o కృష్ణమూర్తి' అని వుంది. 'ఎవరా' అనుకుంటూ ఫ్రం అడ్రసు చూశాడు. రవికుమార్, అడ్వకేట్ విజయవాడ.

తెరిచి చూశాడు. మొదటి సంబోధన



"ఎట్లయినా యిచటనే ఆడుకోనా!"

గురించి అంతా సర్వనాశనమయింది. ఛీ ఛీ. నరకంగా వుంది కొంప. వెంటనే పంపించేయాలి అయ్యో! పంపిస్తే అక్కడ వాడితో తిరగదూ? తిరిగితే నాకేం? కాని చూస్తూ చూస్తూ తిరగటాన్ని ఎందుకు ఒప్పుకోవాలి.

పోనీ అత్తగారిలా రాచిరంపాన పెట్టాలి. అలా చేసినా-పోయిన మనశ్శాంతి ఎవడిస్తాడు? భగవాన్.... ఎలాంటి పరిస్థితి ఏర్పడిందయ్యా. పోనీ ఆ ఉత్తరం అన్నా నాకంటబడక వున్నా బావుండేది కదా. ఛీ! ఎన్నాళ్ళ నుంచి సాగుతోందో ఈ కథ. అందుకే చదువుకున్న అమ్మాయిల్ని చేసుకోవద్దురా అంటూండి బామ్మ. అంతా కర్మ.

"కాఫీ రడీ."

"ఏమండీ ఎక్కడికన్నా వెళ్దాం."

"ఎక్కడికి? నా బొందలోకి. చిరాగ్గా వుంది. వెళ్ళవతలికి."

"అలాగే. మంచిది" అంటూ మూతి ముడుచుకు వెళ్ళిపోయింది రాధ. మనసులో మాత్రం ఉల్లాసంగా ఉంది. పాపం తన భర్త అవస్థ చూస్తుంటే జాలేస్తోంది. 'లేకపోతే తనను ఏడిపిద్దామనుకుంటాడా? తిక్క చక్కగా కుదిరింది' అనుకుంటూ తనపని చేసుకుంటోంది.

మూడు రోజులు గడిచాయ్. ఇల్లంతా కామ్‌గా వుంటోంది. తొమ్మిది గంటలకల్లా ఆఫీసు. రాత్రి ఎనిమిదిగంటలకి యిట్లా వస్తూ అన్నం తినడం. ఆలోచిస్తూ పడుకోవడం. ఇదీ వరస కృష్ణమూర్తిది.

రాధాదేవికి విసుగు పుట్టింది. ఇక చెప్పేయాలని ఆ రాత్రి మెలగా కృష్ణమూర్తి పక్కన చేరింది. చిరాగ్గా చూశాడు కృష్ణమూర్తి.

"ఏమండీ."

"ఊ."

"మరే.... మరే."

"ఏమిటి?"

"పది రోజుల క్రితం ఒక ఉత్తరం వచ్చిందండీ."

"ఏదీ?" గుండెలు కొట్టుకున్నాయి ఎందుకో.

"అదే మీరు రాసి పోస్టు చేశారు చూశారా! అది"

"నేను రాయడమేమిటి? పోస్టేమిటి? ఉత్తరమేమిటి" ఏమీ ఎరగనట్టూ.

"అదే 'డియర్ కృష్ణా' అంటూ సరళ

# గాయం

రాత్రి ప్రవేశిస్తుంది
భూమి నిద్రిస్తోన్న సమయం చూసి
అరణ్యాల్లోంచి రాక్షస వృక్షాలు
ఊడల్తో ఆకాశం గుండెల్ని
కుమ్మేస్తాయి
గాయం తయారవుతుంది గుండ్రంగా
అందులోంచి విడువకుండా
స్రవిస్తుంది
వెన్నెల.

—'నందనోదయ'

పేరుతో మీకు మీరే ప్రేమలేఖ రాశారూ? అది."

"మైగాడ్. అది నీకెలా తెలుసూ?"

"రాస్తే రాశారుగాని, కాస్త చేతివ్రాత మార్చి, అయితే అయింది కాస్త దూరం వెళ్ళి, పోస్టుచేస్తే మీరనుకున్న పని జరిగేదికదా."

మాటాడలేదు కృష్ణమూర్తి. తప్పేననుకున్నాడు.

"ఏమండీ"

"ఊ!"

"మరే. మూడురోజుల క్రితం అలాగే నాకు నేను రాసుకున్న ప్రేమలేఖ ఒకటి వచ్చిందండీ."

"ఆ!"

"ఆ! కాని మీలా నేను ఈ ఊళ్ళో పోస్టు చెయ్యలేదు. నేనే ఉత్తరం రాసి ఆ ఉత్తరాన్ని కవర్లో పెట్టి బెజవాడ మా ఫ్రెండ్ ఇంటికి ఉత్తరం రాసి అక్కడ దాన్ని పోస్టు చేయమని చెప్పాను."

"ఏమిటి! నిజంగా!"

"అవును. అందుకే మీరు నన్నేడిపించా అనుకుంటే నేనే మిమ్మల్నేడిపించాను." దేనికైనా కాస్త బుర్ర వుండాలండీ."

"నిజంగానా! అయితే రవికుమార్ అంటే నీ వూహా ప్రియుడా?"

"క్వయిట్ కరక్ట్"

గట్టిగా దగ్గరకు లాక్కొని చెంపమీద కసితీరా కొరికేశాడు.

"అలాగుట్టోయ్. అమ్మా అదరకొట్టేశావే. అయితే కావాలనే ఆ ఉత్తరం నా కళ్ళబడేశావన్నమాట?"

"అనే కదా అర్థం" అంటూ చెంప తుడుచుకుంది.

"నిన్నూ" అంటూ ఇంకా దగ్గరికి తీసుకున్నాడామెను. సిగ్గేసి దీపం తక్కువ కళ్ళు మూసుకుంది.

